PRASAD INFOSYS
http://prasadinfosys.yolasite.com

**విద్యా హక్కు--2009 చట్టంలోని ముఖ్యాంశాలు / 2009వ సంవత్సరపు విద్యాహక్కు చట్టం ప్రధానాంశాలు**

*బాలల ఉచిత నిర్బంధ విద్యా చట్టంలోని ముఖ్యాంశాలు ఇవి:*

• 6-14 ఏళ్ళ మధ్య వయస్సు కలిగిన భారతీయ బాలలందరికి ఉచిత నిర్బంధ విద్య/**'కలిగిన' అనే పదం అవసరంలేదు**

• ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు, ఏ విద్యార్థి విద్యా స్థాయిని తగ్గించడానికి, లేదా పాఠశాలనుంచి తొలగించడానికి, లేదా ఏదైనా బోర్డు పరీక్షలో ఉత్తీర్ణులు కావాలని షరతు విధించడానికి వీలులేదు.

• ఆరేళ్ళకు మించిన వయసుకలిగి, పాఠశాలలో చేరని పిల్లలను, లేదా చేరినా, తన ప్రాథమిక విద్య పూర్తిచేసుకోలేకపోయిన పిల్లలను , (ఆ బాలుడు లేదా బాలికను), వారి వయస్సుకు తగిన తరగతిలో చేర్చుకోవాలి. అయితే, తన వయసుకు తగిన తరగతిలో నేరుగా ప్రవేశం పొందిన ఆ బాలుడు లేదా బాలికకు , చదువులో , తన తరగతిలోని మిగతా విద్యార్థులతో సమాన స్థాయిలో వుండడానికి వీలుగా, ప్రత్యేక శిక్షణ పొందే హక్కు వుంటుంది. ఈ ప్రత్యేక శిక్షణ ఎలా వుండాలి, ఏ సమయాలలో వుండాలి అనేవి నిర్దేశించబడతాయి. ఇంతేకాకుండా, ఈ విధంగా ప్రాథమిక విద్యలో ప్రవేశం పొందిన విద్యార్థికి, తన ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు, అంటే, 14 ఏళ్ళు నిండిన తర్వాతకూడా, ఉచితంగా విద్యనేర్చుకునే హక్కు వుంటుంది.

• పాఠశాలలో ప్రవేశానికి వయస్సును ధ్రువీకరించే రుజువు: జననాలు, మరణాలు,వివాహాల చట్టం--1856 నిబంధనల ప్రకారం జారీచేసిన జనన ధ్రువీకరణ పత్రం (బర్త్ సర్టిఫికేట్) , లేదా ఇతర నిర్దేశిత దస్తావేజు ఆధారంగా, ప్రాథమిక విద్యలో ప్రవేశానికి, ఆ విద్యార్థి వయస్సును నిర్ణయించాలి. అయితే, వయస్సును నిర్ధారించే రుజువేదీ లేదనే నెపంతో , ఏ విద్యార్థికి పాఠశాలలో ప్రవేశాన్ని నిరాకరించడానికి వీలులేదు.

• ప్రాథమిక విద్య పూర్తిచేసిన విద్యార్థికి , ఆ విషయాన్ని ధ్రువీకరిస్తూ, ఒక ధ్రువపత్రాన్ని (సర్టిఫికేట్ ను) జారీచేయాలి.

• ఈ చట్టం ప్రకారం విద్యార్థి- ఉపాధ్యాయుల దామాషా నిర్దిష్టంగా వుండాలి

• ఈ చట్టం, జమ్ము-కాశ్మీర్ మినహా, మిగతా భారత దేశానికంతటికి వర్తిస్తుంది.

• ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు అన్ని ప్రైవేటు పాఠశాలల ప్రవేశాలలో, ఒకటవ తరగతిలో 25 % రిజర్వేషన్ కల్పించాలని ఈ చట్టం నిర్దేశిస్తున్నది/**'ప్రవేశాల' అనే పదాన్ని చేర్చడమైనది..తర్వాత 'లో' అనే అక్షరం చేర్చడమైనది**.

• నేర్పే చదువు , ఎప్పటికప్పుడు, మరింత నాణ్యంగా వుండాలని ఈ చట్టం నిర్దేశిస్తున్నది.

• ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, ఐదేళ్ళలోగా, తమ బోధనకు తగిన విద్యార్హత పొందాలి. లేకుంటే, వారు తమ ఉద్యోగం కోల్పోవలసి వుంటుంది.

• పాఠశాలకు ప్రాథమిక వనరులను సమకూర్చుకునే విషయంలో, ఏవైనా లోటుపాట్లుంటే, మూడేళ్ళలోగా వాటిని చక్కదిద్దుకోవాలి/ **లేనిపక్షంలో గుర్తింపు రద్దు చేయాలి....ఆంగ్ల వ్యాసంలోని ఈ వాక్యం అనువాదం చేయబడలేదు.**

• ఆర్థిక భారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా భరిస్తాయి